విశాలాంధ్ర
గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

చి'వరి'కి నీరేది

- పేరుకు పోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు
- నీరులేక నాట్లు పడని దుస్థితి
- అయోమయంలో రైతులు

విశాలాంధ్ర-వీరవాసరం: చి'వరి'కి సాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. రబీ సాగుకు ఆదిలోనే నీటి ఎద్దడి మొదలైంది. దాళ్వా సాగుకు సంబంధించి మెంటేపూడి - మత్స్యపురి పంటకాలువ నీరు అందించ లేని దుస్థితి నెలకొంది. మత్స్యపురి గ్రామంలో ఆయకట్టుకు నాలుగు రోజులుగా సాగునీరు సక్రమంగా అందక పోవడంతో దమ్ము చేయడానికి, నాట్లు వేయడానికి ఇబ్బంది పడుతున్నామని రైతులు వాపోతున్నారు. నారు పెరిగి వరినాట్లకు సిద్ధమైనా చేలల్లో దుక్కి చేయటానికి నీరు లేదని ఆవేదన చెందుతున్నారు. దీంతో రైతులు సాగుపై అయోమయంలో పడ్డారు. ఎగువ గ్రామాల్లో కొందరు రైతులు కాలువకు అడ్డుకట్ట వేయడం, పలుచోట్ల వ్యర్థాలు పేరుకుపోవడంతో నీరు కిందికి రావడంలేదని పేర్కొంటున్నారు. వీరవాసరంలో జాతీయ రహదారిపై ఉన్న పశ్చిమ కాలువ నుంచి బ్రాంచి కాలువగా ఉన్న మెంటేపూడి -మత్స్యపురి పంట కాలువలో వంతెన వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు, తూడు పేరుకుపోవటం, ఫలితంగా మత్స్యపురి ఆయకట్టులోని కొన్ని వందల ఎకరాలకు నీరు అందక వరినాట్లు వేయలేని పరిస్థితి ఏర్పడింది. మెంటేపూడి, మత్స్యపురి ఆయకట్టు భూములకు సాగునీరు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను రైతులు కోరుతున్నారు.

త్రాగునీరు కలుషితం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో పొంగుటూరు గ్రామ పంచాయతీ పరిధి కన్నాయిగూడెం గ్రామంలో గత 2 రోజుల నుంచి మంచినీరు కలుషితమై బురద నీరుగా వస్తుందని కన్నాయిగూడెం గ్రామ ప్రజలు ఆందోళన చెందు తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత ఏడాది కూడా వరుసగా మంచినీరు కలుషితమై బురదలుగా వచ్చాయని, గ్రామ ప్రజలు అధికారులకు పలుమార్లు విన్నవించుకోగా సమస్య పరిష్కరించినప్పటికీ, మరలా ఇప్పుడు మంచినీటి పైపులో నుంచి బురద నీరు వస్తుందని గ్రామాన్ని పరిపాలించే నాయకులు కానీ, సంబంధిత అధికారులు కానీ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి ముందుకు రావడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామ ప్రజలు దూర ప్రాంతాల నుండి మంచినీరు కొనుగోలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి కలుషితమవుతున్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

1.18 లక్షల పశువులకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు

విశాలాంధ్ర - ఏలూరు : పశువుల్లో లంపి వైరస్ వ్యాధిని అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా టీకాల కార్యక్రమం చేపట్టి ఇంతవరకు 1,18,650 డోసుల టీకాలు వేసినట్టు పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి. నెహ్రూబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వ్యాధి నివారణకు జిల్లాకు 1,20,800 డోసులు టీకాలు వచ్చాయన్నారు. జిల్లాలో 1,09,000 అవులు వుండగా ఇంతవరకు 1,07,009 ఆవులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. 11,641 గేదెలకు కూడా టీకాలు వేశామన్నారు.అవసరమైన మేరకు జిల్లాకు ఇంకా టీకా డోసులు రప్పిస్తున్నామన్నారు.పట్టణ ప్రాంతాల్లో వీధి పశువులకు కూడా ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నామన్నారు. కొన్ని పశువులలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగ ఉండడంవలన టీకాలు వేసినప్పటికి వ్యాధి లక్షణాలు కనిపించినా తీవ్రత అంతగా ఉండదన్నారు. వ్యాధి సోకిన పశువులను మంద నుండి వేరుచేసి ఉంచాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు.

పిల్లలకు బీసీజీ టీకాలు వేయించాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సచివాలయాల్లో సార్వత్రిక వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించినట్టు పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సంతోష్ నాయుడు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంను సందర్శించి చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేస్తే వాటి విధి విధానాలను పరీక్షించారు. ఒక సంవత్సరం లోపు పిల్లలకు బీసీజీ టీకాలు 10 మందికి వేశారని డాక్టర్ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జె విల్సన్ బాబు, ఎ. కృష్ణ, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి నగదు, నిత్యావసరాల అందజేత

విశాలాంధ్ర - ముదినేపల్లి : ఇటీవల పామర్రు మండలం పెదమద్దాలి గ్రామానికి చెందిన పీర్ల కాశీం వలి (28) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న ముదినేపల్లి ప్రముఖ వైద్యులు అంబుల మనోజ్ కుమార్తె అమరావతి మాజీ అంబాసిడర్ వైష్ణవి మృతుని కుటుంబసభ్యులకు ఐదు వేలు నగదు , నిత్యావసరాలు అందజేశారు. మందుల షాపు యజమాని సయ్యద్ జిలాని రూ ఒక వెయ్యి , కలిదిండి వైద్యులు మస్తాన్ వలీ రూ. 5 వేలు నగదు అందజేశారు. మృతునికి భార్య , ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఎట్టకేలకు స్థలాలకు మట్టి, పూడిక పనులు

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం నారాయణపురంలో జగనన్న ఇళ్ల నిర్మాణాల కోసం ఉంగుటూరులో ప్రభుత్వం రైతుల నుండి భూమిని సేకరించి మూడు సంవత్సరాలు దాటింది .ఎట్టకేలకు ఆ స్థలాల్లో మట్టిపూడిక పనులు బుధవారం మొదలయ్యాయి .ఆన్లైన్లో టెండర్లు రూ .40 లక్షలకు పాట దక్కించుకున్న గుత్తేదారుడు ఉంగుటూరు చెరువు నుంచి మట్టి తెచ్చి ఇళ్ల స్థలాల లోతట్టు భూములను మెరక చేస్తున్నారు. వారం పది రోజుల్లో పూడిక పనులు అయ్యేలా కృషి చేస్తామన్నారు.

నేడు ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ

విశాలాంధ - ముదినేపల్లి : మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ముదినేపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.మల్లేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సామాజిక తనిఖీ 28 .12 .2022 నుండి 12 .1. 2023 వరకు గ్రామాల్లో జరిగిన 13 ,14 విడతల సామాజిక తనిఖీల్లో భాగంగా ఈ తనిఖీ ప్రజావేదికపై జరుగుతుందన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో 32 గ్రామ పంచాయతీల్లో ప్రజా ప్రతినిధులు , మండల స్థాయి అధికారులు , ఆయా సామాజిక తనిఖీ సిబ్బంది విషయాలపై చర్చించనున్నారు

బలహీన వర్గాల అభివృద్ధికి ఎన్టీఆర్ కృషి ఎనలేనిది

విశాలాంధ్ర - ఏలూరు : తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ అని టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) , పార్లమెంటు మాజీ సభ్యులు మాగంటి బాబు అన్నారు. స్థానిక టిడిపి జిల్లా ప్రధాన కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బడేటి చంటి, మాగంటి బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన యుగపురుషుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని 3వ డివిజన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్ సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, తెరపల్లి రవి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో: నందమూరి ఎన్టీ రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా ఉండి పార్టీ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కాగిత సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, శివ స్వచ్ఛంద సేవా సంస్థల చైర్మన్ వేటూరి వెంకట శివరామరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు తదితర నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు,మాజీ ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి లక్ష్యంగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని వారి అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడ్డారని వారు గుర్తు చేసుకున్నారు. అనంతరం వృద్ధులకు, పేదలకు పండ్లు, దుప్పట్లు నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాగిత మహంకాళి, కందుల బలరాముడు, జుత్తుగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాళ్ళలో : ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన

వ్యక్తి నందమూరి తారకరామారావు అని ఉండి శాసన సభ్యులు మంతెన రామరాజు అన్నారు.ఎన్.టి.ఆర్ 27 వ వర్ధంతి సందర్భంగా పెద అమిరంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం కిలో రూ.2లకు బియ్యం అందించి పేదలను ఆదుకున్న మహా వ్యక్తని,సు పరిపాలన అందించిన యుగ పురుషుడని కొనియాడారు. ఈ సందర్భంగా కాళ్ళ, పెదమిరం గ్రామాల్లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుండబత్తుల నాగేశ్వరరావు, బండారు వేణు, కె.వి. తోటఫణి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : కొయ్యలగూడెం పట్టణంలో జాతీయ ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల, పట్టణ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం పేద ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. పొంగుటూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నిమ్మగడ్డ రవీంద్రనాథ్, పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కలిదిండిలో : మండలంలోని మూలలంక కొండంగి, పడమట పాలెం, ఎస్ ఆర్ పి అగ్రహారం, కలిదిండి గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు పోకల జోగిరాజు మాట్లాడుతూ టీడీపీని స్థాపించి అనతి కాలంలోనే అధికారం చేపట్టి పేద, బడుగు బలహీన వర్గాల వారికి కిలో రూ. 2 లకే బియ్యం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నున్న రమాదేవి, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లమనేని శ్రీనివాస చౌదరి తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురంలో : మక్కినవారిగూడెంలో మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నాయుడు రామకృష్ణారావు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామమూర్తి, కేతవరం ఉప సర్పంచ్ భీమవరపు జగన్మోహన రావు, తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయిలో : నూజివీడులో తెలుగుదేశం పార్టీని గెలిపించడమే ఎన్టీఆర్ కు నిజమైన నివాళి అని నియోజకవర్గ నాయకులు పర్వతనేని గంగాధర్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన చాట్రాయి లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధనకై మనమంతా పనిచేయడం అంటే నూజివీడు ఎమ్మెల్యే సీటును తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడమే అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా ఉన్నప్పుడు ఆనాటి ప్రధాని విపిసింగ్ సహకారంతో బలహీన వర్గాలకు స్థానిక సంస్థలలో 27 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ ది అని గుర్తు చేశారు. మాజీ ఎంపిపి కందుల కృష్ణ మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఎన్టీఆర్ కొండంత అండగా ఉన్నారన్నారు. సభలో అత్తులూరిరమేష్ ఆరుగొలను పేట మాజీ సర్పంచ్ ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, చిత్తపూరు మాజీ సర్పంచ్ కొత్తపల్లి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో: పాలనలో వినూత్న సంస్కరణలు తెచ్చిన

నందమూరి తారక రామారావు చిరస్మరణీయులని ముదినేపల్లి మండల టిడిపి అధ్యక్షులు చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి పేర్కొన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 27వ వర్ధంతిని ముదినేపల్లి సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన టిడిపి నాయకులు రాష్ట్రానికి ఆయన అందించిన పాలన, సంస్కరణలు గుర్తు చేసుకున్నారు. అల్లూరు గ్రామంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దావు నాగరాజు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చలసాని జగన్మోహన్రావు, వీరమల్లు నరసింహారావు, బొంగు రవి, రాంబాబు, జాస్తి రాజా, బొమ్మనబోయిన కనక చింతారావు , పి రామ్మోహనరావు , తోట రాజేంద్ర , నీలపాల పాండురంగారావు , కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయాల ఎదుట సీపీఐ ధర్నా

విశాలాంధ్ర - వేలేరుపాడు : ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణిలో పాలన సాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును వ్యతిరేకిస్తూ మండలంలోని పలు సచివాలయాల ముందు సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల సమస్యలను ఏళ్ల తరబడి నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2017లో నష్టపోతున్న నిర్వాసిత కుటుంబాలకు సంబంధించిన సర్వే పూర్తి చేసి కూడా నేటి వరకు ఒక్క కుటుంబానికి కూడా పూర్తి స్థాయిలో ప్యాకేజీ అందించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శమన్నారు. కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారే తప్ప నిర్వాసితులకు న్యాయం చేసేలా లేరని వాపోయారు. గోదావరి వరదలు వచ్చిన కాలంలో హడావుడి చేయటం ఆపై నిర్వాసితుల ఊసే లేకపోవడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారిందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా త్వరితగతిన పూర్తి ప్యాకేజీ అందించి పునరావాస ప్రాంతాలకు ముంపు గ్రామ ప్రజలను తరలించాలన్నారు. పలు సమస్యలను తెలియజేస్తూ నార్లవరం, తిరుమలాపురం సచివాలయాల్లో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, మండల కార్యదర్శి బాడిశ రాము, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కారం దారయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు సోడే రమాదేవి, కురిమేళ్ళ వెంకటేశ్వర్లు, కరటం వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎర్ర మధు, కారం భోజ్జి, కట్టి గోపాలరావు, బంధం నాగేశ్వరరావు, స్థానిక గ్రామశాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ పోరుబాట విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : సీపీఐ పోరుబాట కార్యక్రమాలను విజయ వంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద బుధవారం సీపీఐ నాయకులు, ఏఐటీయూసీ నాయకులతో కలిసి సీపీఐ పోరుబాట గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 23, 24 తేదీలలో రెవెన్యూ డివిజనల్ పరిధిలో ఉన్న తహసీల్దారు కార్యాలయల వద్ద సిపిఐ, ఏఐటియుసి నాయకుల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు తెలిపారు. ఈనెల 25వ తేదీన విశాఖపట్నం నగరంలో జరిగే కార్మిక మహా గర్జనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వేలాదిగా తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, పట్టణ అధ్యక్షుడు ఎస్.కె బాజీ, ఏఐటీయూసీ నాయకులు వెలగల రామారావు, ఎస్. గిరి తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాలలో వినతిపత్రాలు

విశాలాంధ్ర - కుక్కునూరు : మండలంలో నెలకొన్న అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించటంతో పాటు పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పలు సచివాలయాలలో వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి,సహాయ కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపు సాకుతో అభివృద్ధి పనులు మంజూరు చేయకపోవడంతో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. కనీసం ఆ రహదారులు మరమ్మతులకు నోచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు వరకా శ్యామల,మడిపల్లి రమణయ్య, పల్లెల భిక్షం, బాబురావు,సంగెపు పెంటయ్య,ఉంగా, రాజు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న లబ్ధిదారులకు రూ.5లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర - ఉండి : జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించి, మౌళిక సౌకర్యాలు కల్పించాలని సీపీఐ ఉండి మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు డిమాండ్ చేశారు.సీపీఐ రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా బుధవారం ఉండి లో జగనన్న కాలనీల్లో గృహాల నిర్మాణ పనులను పరిశీలించారు. జగనన్న గృహ నిర్మాణ లబ్ధిదారులను కలిసి గృహ నిర్మాణంలో వారెదుర్కొంటున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.జగనన్న కాలనీల్లో సరైన రోడ్లు, విద్యుత్,నీటి సరఫరా లాంటి మౌళిక సదుపాయాలు లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్లు సరిగా లేక గృహ నిర్మాణ మెటీరియల్ తెచ్చు కోవడంలో ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. కాలనీలకు వెళ్ళడానికి సరైన రోడ్లు నిర్మించాలని, త్రాగునీరు, విద్యుత్ లాంటి మౌళిక సదుపాయాలు కల్పించాలని, గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని, లబ్ధిదారుల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు.జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సీపీఐ చేపట్టిన పోరుబాట కరపత్రాలను పంపిణీ చేశారు.లబ్ధిదారులచే సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తమ్మరాని శ్రీనివాస్,కోన గొల్లయ్య, కొడవర్తి రమేష్, పెద్దింటి సింహాచలం,నేర్లగంటి చెంచు, కె.వెంకన్న,కప్పిరి మారియ్య,నేర్లగంటి దుర్గారావు, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు

ఆయాల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర- ఏలూరు : లింగపాలెం మండలం లో ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో, హై స్కూల్లో పనిచేస్తున్న మరుగుదొడ్లు శుభ్రం చేస్తున్న ఆయాలకు బకాయిపడిన 30 నెలల నుండి 36 నెలల వేతనాలను తక్షణమే చెల్లించాలని ఏఐటీయుసి జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా ఆయా వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్ను కలిసి ఆయాలకు బకాయి పడ్డ వేతనాలు గురించి వినతి అందజేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డిఇఓతో మాట్లాడి సమస్య పరిష్కారానికి సహకరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు బండి వెంకటేశ్వరరావు, ఆయా వర్కర్స్ యూనియన్ నాయకులు కంకిపాటి బుచ్చిబాబు, చాట్ల పుల్లారావు మాట్లాడుతూ గత 2 సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ దృష్టికి రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి అనేక పర్యాయాలు బకాయి పడ్డ వేతనాల గురించి విన్నవించుకున్నా సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి జయలక్ష్మి, పి. పంగిడమ్మ, డి సలోమి, బొట్టా దుర్గమ్మ, కె. మరియమ్మ, కొండ బోయిన రమాదేవి, కంభంపాటి నారాయణరావు, బి. రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఇన్సూరెన్స్ పథకాన్ని వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - నిడమర్రు : ప్రతి పేదవాడికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద రూ.5 లక్షలు వరకు వైద్యం కొరకు ఇన్సూరెన్సు ఇచ్చి ఉచితంగా భారత దేశములో ఏ ప్రాంతంలోనైనా ప్రభుత్వ, కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకొనుటకు సదుపాయం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని నిడమర్రు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పివివి ప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలో ఆయన పర్యటించారు. మండలంలోని సుమారు 22,367మంది పేదలు ఉండగా అందులో నేటి వరకు 16,565 మందికి ఇ కె వై సిచేయడం పూర్తి అయినట్లు తెలిపారు. ఇంకా 5802 మందికి ఇ కె వై సి చేయవలసి ఉన్నదని ఆయన అన్నారు. ఈ లబ్ధిదారులు పేర్లు సంబంధిత వాలంటీర్లు ద్వారా పూర్తిచేయాలని ఆయన కోరారు.

ఏపీ నిట్‌కు జాతీయస్థాయి ప్రాజెక్టు మంజూరు

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపి నిట్)కు జాతీయస్థాయి ప్రాజెక్టు మంజూరైంది. కొత్త స్పింట్రోనిక్స్ పదార్థాలపై ప్రయోగాత్మకంగా పరిశోధనలు చేసేందుకు వీలుగా సంస్థలోని స్కూల్ ఆఫ్ సైన్సెస్ (ఫిజిక్స్) విభాగానికి చెందిన సహాయ ఆచార్యులు డాక్టర్ పరమానిక్ తపస్ కృషి ఫలితంగా రూ. 31.4 లక్షల విలువైన " టర్నరీ పినిక్టైడ్స్ లో అయస్కాంత, ఎలక్ట్రానిక్ లక్షణాలపై అధ్యయనాలు". అనే ప్రాజెక్టును దక్కించుకున్నారు. ఈ ప్రాజెక్టును భారత ప్రభుత్వ ఆధీనంలోని సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్ (ఎస్.ఈ.ఆర్.బి) మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు రావడానికి కృషి చేసిన వారిని నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే , రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.ఆర్.కె.శాస్త్రి, స్కూల్ ఆఫ్ సైన్సెస్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ వి.సందీప్ లు బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్, రిజిస్ట్రార్ మాట్లాడుతూ పరిశోధనలు దేశ అభ్యున్నతికి దిక్సూచి వంటివన్నారు. ఈ కార్యక్రమంలోనిట్ అధ్యాపకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

24 వరకు జాతీయ రోడ్డు భద్రత దినోత్సవాలు

విశాలాంధ్ర - భీమవరం : ఈ నెల 18 నుండి 24 వరకు 34 వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, అదనపు ఎస్‌పి సుబ్బరాజు, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి టి. ఉమామహేశ్వరరావు లతో కలసి 34వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలన్నారు. దీని ద్వారా ప్రయాణ సమయంలో తలకు గాయం కాకుండా, మరణాలు సంభవించకుండా ఆపగలమని తెలిపారు. రవాణా శాఖ అధికారులు కళాశాలకు వెళ్లి విద్యార్థులకు హెల్మెట్, సీట్ బెల్ట్ లను వాడడం వలన కలిగే లాభాలను తెలియజేసి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు.రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా ప్రతి రోజూ సాయంత్రం 7 గం.ల నుండి రాత్రి 10 గం.ల వరకు ట్యాక్సీ, బస్సు, లారీ వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లను నిర్వహించాలని తెలిపారు. వాహన దారులు మద్యం త్రాగి వాహనాలను నడపరాదని హెచ్చరించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా సురక్షిత ప్రయాణానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వాహనదారులకు అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి టి. ఉమామహేశ్వరరావు, సంబంధిత శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక

విశాలాంధ్ర -భీమవరం: వారంతా తాము చదువుకున్న కళాశాలలో తిరిగి 15 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్నారు. 2004 నుంచి 2007 సంవత్సరం వరకు ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చదువుకున్నారు. 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని బుధవారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. తొలుత తమకు విద్య నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా తాము ఏ రంగాల్లో స్థిరపడ్డారో వాటికి సంబంధించిన వివరాలను ఒకరికొకరు పంచుకున్నారు . అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. తమ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని పదిలంగా గుర్తుండిపోయేలా చరవాణిలలో వీడియోలు, చిత్రాలను తీసుకుని భద్రపరుచుకున్నారు. తాము చదువుకున్న కళాశాలకు ఏదైనా సహాయం చేయాలని ఈ సందర్భంగా వారు నిర్ణయించుకున్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర- వీరవాసరం: ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని అన్నారు. నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని మండలంలోని నౌడూరులో టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి, అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ నిరంతరం పాటు పడేవారన్నారు. అనంతరం కొణితివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు,రొట్టె, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కొల్లేపర శ్రీనివాస్, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి తమ్మినీడి నాగేశ్వరరావు,తెలుగు యువత అధ్యక్షుడు కౌరు శివకృష్ణ, దంపనబోయిన వెంకట్రావు, యరకరాజు సుబ్బరాజు, ఎలాకాయల రామకృష్ణ, గుబ్బల రాంబాబు, కదలి సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో: భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. భీమవరం టిడిపి కార్యాలయంలో భీమవరం మండలపార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు రేవు వెంకన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. భీమవరం ప్రభుత్వ ఆసుపత్రి యందు చికిత్స పొందుతున్న వారికి నందమూరి అభిమాన సంఘాల నాయకులు పడమట సోమేశ్వరరావు, చిరుకూరి రామకృష్ణచౌదరిల ఆధ్వర్యంలో పాలు, పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. చేపలబజార్ సెంటర్ దగ్గర లంకి చిన్ని ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళి అర్పించిన అనంతరం పేదమహిళలకు బియ్యం పంపిణీ చేశారు.వీరమ్మ చెరువు బీవీరాజ్ పార్క్ దగ్గర స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళి అర్పించిన అనంతరం తెలుగుయువత ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి ప్రారంభించగా ఏ.ఎస్. ఎస్.రాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సూర్యనారాయణరాజు ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్ వాహనంలో తెలుగుయువత నాయకుల నుండి రక్త సేకరణ చేశారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకుడు మద్దుల రాము ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఎన్టీఆర్ చలనచిత్ర సీమలోఎదిగిన పేద ప్రజలకు సేవచేసే దృక్పథంతో తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలలోనే అధికారంలోకి తీసుకువచ్చి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేశారని గుర్తుచేశారు.రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ జాతీయ రాజకీయాలలో ప్రవేశించి నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా కేంద్ర రాజకీయాలన్నీ శాసించారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసిమాబేగం, ఎండీ షబీనా, బి.పద్మ, మామిడి శెట్టి ప్రసాద్, మైలాబత్తుల ఐజాక్ బాబు, మాత సురేష్ బాబు, గునుపూటి తిరుపాల్, ఎద్దు యేసు పాదం, చెల్లబోయిన సుబ్బారావు, నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో: పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారి,27వ వర్ధంతి సందర్భంగా కాకర్ల కాంప్లెక్స్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహం కి పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పట్టిష్టంగా ఉండి రాబోయే ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు , పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో దుద్దే దుర్గారావు, అన్నప రెడ్డి గంగాధర్ రావు తదితర తెలుగుదేశం కార్యకర్తలు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలోపట్టణ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము,నాయకులు మండవ లక్ష్మణరావు, పెనుమర్తి రామకుమార్, పరిమి సత్తిపండు, నంబూరి రామచంద్ర రాజు, బొబ్బర్ రాజ్ పాల్ కుమార్, కరుటూరి రమదేవి, పగడం సౌభాగ్యవతి, ఆకుమర్తి రామారావు, పాతూరు అంబేద్కర్, రాజాన సత్యనారాయణ, కంపా రాజేంద్ర, చెరుకూరి శ్రీధర్,మండపల్లి లక్ష్మయ్య, చిట్రోజు తాతాజీ, షేక్ యాకూబ్, పెసర గంటి జయరాజు,అల్లూరి రామకృష్ణ, గుమ్మడి ప్రసాద్,రాయప్రోలు రాంబాబు,మారిశెట్టి బాలచిట్టమ్మ, చేను ప్రసాద్,కోటగిరి ప్రమీల, కన్నం శ్రీదేవి, తోట కృపావరం కాసాని ప్రసాద్,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మండల టీడీపీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని గురవాయిగుడెం లోని మండల పార్టీ కేంద్రం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం శ్రీనివాస పురం గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్ చంద్ర శేషు ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు రక్తదానం చేశారు.

ఘనంగా మావుళ్ళమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవార్ల జాతర

విశాలాంధ్ర-వీరవాసరం: మండలంలోని రాయకుదురు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవతలు మావుళ్ళమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతర సందర్భంగా తెల్లవారుజాము నుండి భక్తులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం అమ్మవార్లను నడివీధి పూరింటికి తీసుకువచ్చి మహా నైవేద్యం సమర్పించి గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం జాతరలో సాంప్రదాయ నృత్యాలు, గరగల నృత్యాలు, సన్నాయి మేళాలు, బుట్ట బొమ్మలు, కేరళ డప్పు వాయిద్యాలు, డాన్స్ బేబీ డాన్స్, శక్తి వేషాలు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. జాతర అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

వీరవాసరంలో : గ్రామ దేవత కోటసత్తెమ్మ అమ్మవారి జాతరను ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాల్లో కనుమ రోజున అమ్మవారికి జాతరను నిర్వహిస్తారు. మేళతాళాలు, గరగల నృత్యాలు, ఆసాదుల నృత్యాలతో జాతర వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. జాతర అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

తెలంగాణ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - ఆగిరిపల్లి : ఆగిరిపల్లి గ్రామంలో తెలంగాణ మద్యం విక్రయిస్తున్న షేక్ భాష అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న తెలంగాణ రాష్ట్రం కి చెందిన మ్యాన్షన్ 6 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని , కేసు నమోదు చేసి , ముద్దాయిని నూజివీడు కోర్టులో హాజరు పర్చినట్లు ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్. చంటి బాబు తెలిపారు.

జగనన్న పత్రాలు పంపిణీ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు : జగనన్న భూ హక్కు పత్రాలను పంపిణీని వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. జగనన్న భూ సర్వే,ధాన్యం కొనుగోలు, మనబడి నాడు-నేడు, మధ్యాహ్న భోజన పథకం, స్పందన దరఖాస్తుల పరిష్కారం, తదితర అంశాలపై బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న భూహక్కు, భూ సర్వే చేసిన భూములకు సంబంధించి 24 వేల భూ హక్కు పత్రాలు ముద్రించి పంపిణీకి నిర్దేశించగా, కేవలం 14 వేల భూ హక్కు పత్రాలు మాత్రమే అయ్యాయని, మిగిలిన పత్రాలను రెండు రోజులలోగా పంపిణీ చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భూహక్కు పత్రాల వివరాలపై అభ్యంతరాలను పంపిణీ సమయంలోనే స్వీకరించి, వాటిని వెంటనే పరిష్కరించేం దుకు చర్యలు తీసుకోవాలన్నారు. మరణించిన వారి విషయంలో చట్టరీత్యా వారసులకు వివరాలపై విచారణ చేసి, మ్యుటేషన్ చేయాలన్నారు. జగనన్న భూ సర్వే మూడు, నాల్గవ విడతలో చేపట్టిన 88 గ్రామాలలో క్షేత్ర స్థాయిలో సర్వే పనులు ఫిబ్రవరి లోగా పూర్తి చేయాలన్నారు. భూ విస్తీర్ణం ఎక్కువగా ఉన్న గ్రామాలకు సంబంధించి సర్వే పనులకు అదనపు సర్వేయర్లు అవసరమైతే తహసీల్దార్లు సంబంధిత ఆర్డీఓ లకు తెలియజేసి, సర్వే పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ పి . అరుణ్ బాబు, అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ ఏ.వి.ఎస్.ఎస్. మూర్తి, జలవనరుల శాఖ ఎస్. ఈ శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ వై. రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి రాజు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మంజుభార్గవి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఏసుదాసు, ప్రభృతులు పాల్గొన్నారు.

జీ తెలుగులో 'శుభస్య శీఘ్రం' సీరియల్ ప్రారంభం

విశాలాంధ్ర-రాజమండ్రి : జీ తెలుగు ఛానల్ లో నూతన సంవత్సర సంక్రాంతి కానుకగా ఇప్పుడు 'శుభస్య శీఘ్రం' అనే కొత్త సీరియల్ ను ప్రారంభిస్తున్నట్లు ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. ఒక మధ్య తరగతి తల్లికి అండగా ఉండే కూతురు తన కుటుంబాన్ని ఆపదల నుండి ఎలా కాపాడుకుందనే ఆసక్తికర కథాంశంతో 'శుభస్య శీఘ్రం' రూపొందిందన్నారు. కుటుంబమే ప్రధానంగా భావించే హీరో జీవితంలో కృష్ణ ఎంట్రీతో ఏం జరిగింది? ద్వేషంగా మొదలైన పరిచయంలో ప్రేమ ఎలా చిగురించింది? ఉప్పు, నిప్పులా ఉండేవారిద్దరిని ప్రేమ ఎలా ఒకటి చేసింది? అనేది తెర పై చూడాలన్నారు. ఈ నెల 23 నుంచి ప్రసారం అవుతుందన్నారు. బుల్లితెరపై ఎన్నో ఏళ్లుగా ప్రేక్షకులను మెప్పిస్తున్న సాంద్ర జయచంద్రన్ , భావన, ఉమాదేవి ఈ సీరియల్లో ప్రధానపాత్రల్లో నటిస్తున్నారని, 'శుభస్య శీఘ్రం' ప్రారంభంతో 'దేవతలారా దీవించండి' సాయంత్రం 6 గంటలకు, 'రాధమ్మ కూతురు' సాయంత్రం 6:30 గంటలకు ప్రసారం కానున్నాయన్నారు. 'శుభస్య శీఘ్రం' రాత్రి 7 గంటలకు ప్రసారం కానుందని తెలిపారు.

నేడు ఉంగుటూరులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామంలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుందని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు పాల్గొంటారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకానున్నారు.

వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి బొమ్మూరు సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ రాజకీయాల్లో ఎన్టిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా మరెందరికో మార్గదర్శకంగా నిలిచిందన్నారు. కోటిపల్లి బస్టాండ్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి వారికి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా గోరంట్ల కార్యకర్తలకు, పేదవారికి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, మార్ని వాసుదేవ్,నున్న కృష్ణ, పండూరి అప్పారావు, పుక్కల సత్తిబాబు, గంగిన నాని,కామిని ప్రసాద్,కామిని భాస్కరరావు, ఆళ్ల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో: ప్రఖ్యాత నటులు, దివంగత నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం పెద్దేవం గ్రామంలోఘనంగా నిర్వ హించారు. ఎస్సి సెల్ నాయకులు తిగిరిపల్లి గోపి అధ్యక్షతన టీడీపీ వర్గీయులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షులు కోడి శంకరం, మాజీ ఎంపిటిసి, రావురూపాడు ముత్యలరావు, మంగభవాని, టీడీపీ సీనియర్ నాయకులు కోడి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సీతానగరంలో :పేద ప్రజల గుండెలో చిరస్మరణీయుడు ఎన్ టి ఆర్ అని టీడీపీ గ్రామ కమిటీ నాయకుడు చంద్రు సత్యప్రసాద్ అన్నారు. మండలంలో రఘుదేవపురం గ్రామంలో ఎన్ టి ఆర్ సెంటర్లో గల నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద 27వ వర్ధంతి ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా చంద్రు సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు చిట్టూరి లక్ష్మణ రావు ఎన్‌టీఅర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు టీడీపీ నాయకులు పూలమాలలు, పువ్వులు జల్లి ఎన్ టి ఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాండ్రు కాశీ విశ్వనాథం, మండవల్లి జయ బాబు, అంగరాజు, శ్రీనివాసు, పల్లి శ్రీను, పుక్కాల శ్రీను యడ్ల రమేష్, మేడసాని నూకరాజు, పసలపూడి రామారావు, యలమాటిపూసలు, జాఫర్, నాగవిజయ శ్రీను, మొదలగు టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కాకినాడలో : తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు కీ.శే. నంద మూరి తారక రామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకొని, పలు కార్యక్రమాలలో కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ప్రధాన కార్యదర్శి లీలా ప్రశాంతి పాల్గొన్నారు. ముందుగా కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కాకినాడ జనరల్ హాస్పిటల్ మెడికల్ వార్డులో తెలుగు దేశం నాయకులు శేరు చిన్న అధ్యర్యంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, ప్రధానకార్యదర్శి చాపల లీలా ప్రశాంతి పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంలో : కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు 27వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, కాకినాడ టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), నాయకులు పేరాబత్తుల రాజశేఖర్, సుంకర పావని, వాసంశెట్టి సత్య, పెంకే శ్రీనివాస్ బాబా, తుమ్మల సునీత, చప్పిడి వెంకటేశ్వరరావు, శేరు చిన్న, చాపల ప్రశాంతి, సుంకర తిరుమల కుమార్, పోలిపల్లి జగన్, ఎండి జహీరుద్దీన్ జిలాని, తాతపూడి రామకృష్ణ, ఎవిడి మెంటారావు తదితరులు హాజరయ్యారు. అలాగే కాకినాడలోని ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులకు శేరు చిన్న ఆధ్వర్యంలో పండ్లను పంచారు. తనతో పాటు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలకు హాజరు కాకుండా ఎంతో మందిని అడ్డుకుని గృహనిర్బంధం చేయాలనుకున్నా వాటిని అధిగమించి ఈ వర్ధంతి వేడుకలకు ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం కార్యకర్తలు సంఖ్యలో హాజరైనట్లు చిన్న చెప్పారు.

మండపేటలో: ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో నందమూరి తారక రామారావు చెరగని ముద్ర వేసుకున్నారని శాసన సభ్యుడు వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి సినీహీరో ఎన్టీఆర్ 27వ వర్ధంతిని మండపేటలో బుధవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు వుంగరాల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ల పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. టీడీపీ కార్యాలయం నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వాణిమహల్ కరాచీ సెంటర్ కు తరలి వచ్చి ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాసిన కాశీ విశ్వనాథం, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గుండు తాతరాజు, టీడీపీ నాయకులు కాళ్లకూరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు అత్తిలి సత్యనారాయణ, చంద్రు సుబ్బారావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో : ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైల సత్యనారాయణ పిలుపునిచ్చారు. దివంగత నందమూరి తారకరామారావు 27 వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సతివాడ రాజేశ్వరరావు, పైలా అయ్యప్ప, కోటపాటి బసవయ్య, ముచ్చి అప్పలరాజు, మనుమంతు బాబ్జీ, తదితరులు పాల్గొన్నారు.

అనపర్తిలో: తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఉత్తేజపరిచి, ప్రపంచానికి తెలుగు వారి ఉనికిని చాటిన ధీశాలి, తెలుగుతల్లి ముద్దుబిడ్డ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్ టి ఆర్ వర్ధంతి సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి, రామవరం, మహేంద్రవాడ, కొప్పవరం, పొలమూరు, చిన పొలమూరు, పొలమూరులో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్స్ కు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), పార్టీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి, కర్రి వెంకట రామారెడ్డి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు సత్తి దేవదాన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరులో : నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలు బుధవారం కొవ్వూరులో ఘనంగా నిర్వహించారు. కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, కంటమని రామకృష్ణల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం పట్టణ బస్టాండ్ సెంటర్, విజయ విహార్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాట్రు శ్రీనివాస్, మద్దుల సత్యనారాయణ, కలగర రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పి గన్నవరంలో : తెలుగు ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్ అన్నారు. ఆయన పి గన్నవరం మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పి గన్నవరం మూడు రోడ్ల కూడలిలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పి గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు ఆసుపత్రి సిబ్బందికి మోకానంద సాగర్ సౌజన్యంతో వస్త్రాలను పంపిణీ చేశారు. టిడిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పులపర్తి రవికుమార్ రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అమలాపురంలో : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా అమలాపురం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఆధ్వర్యంలో పట్టణంలోని గడియారం స్థంభం సెంటర్, నల్లవంతెన వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ సినిమా రంగంలో గాని రాజకీయ రంగంలో గాని ఎన్టీఆర్‌కి ఎవరు సాటి లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నల్లా స్వామి, మండలం అధ్యక్షులు ఆరిగేలా నానాజీ, దెందుకూరి సత్యనారాయణ రాజు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికారప్రతినిధి కర్రి రామస్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బత్తుల ప్రసాద్, జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో :బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని గోపాలపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం దేవరపల్లి లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం యర్నగూడెం లోని ఆర్ కన్వెన్షన్ హాలులో ఏర్పాటుచేసిన భారీ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రారంభించి వెంకటరాజు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల టిడిపి అధ్యక్షులు ఆంద్రు అనిల్, గన్నమని హరికృష్ణ, గోపాలపురం టిడిపి అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ,పెనుమత్స సుబ్బరాజు, ఉప్పులూరి రాంబాబు, ముళ్ళపూడి దొరాజీ చౌదరి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. దేవరపల్లిలోని స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కడియాలమ్మ గుడి వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి సీనియర్ నాయకులు సుంకర దుర్గారావు, ఓరిగంటి లక్ష్మీపతి రాజు, గ్రామ టిడిపి అధ్యక్షుడు గద్దె సుబ్రమణ్యం, యాగంటి సాయిబాబు, నందిన బుల్లి రాజు, ఉప్పలపాటి శివ, పాముల భూదేవి, చింతపల్లి నాగమణి, ఓరుగంటి వాసు, పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేవరపల్లి మండలంలో ఎన్టీఆర్ 27 వర్ధంతి సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గోపాలపురంలో:ఆంధ్రుల గుండెల్లో అన్నగా,పేదబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టిడిపి సీనియర్ నాయకులు యంత్రప్రగడ మంగారావు, జ్యేష్ఠశ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని స్థానిక బస్టాండ్ వద్ద నందమూరి తారక రామారావు 27.వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యంత్రప్రగడ. మంగారావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగు లోగిళ్ళలో రాజకీయ రంగ ప్రవేశం చేసి చరిత్ర మార్చిన వాడు ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రావులపాలెంలో : తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, కీ.శే. నందమూరి తారక రామారావు అని తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ అన్నారు. రావులపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల రామకృష్ణ తదితర నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి రామారావు, కోట వెంకటేశ్వర రావు, బొంతు రాంబాబు, గుర్రాల నాగభూషణం, సాధనల బాబి, అంబటి కుమార్, కాకుమళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో 27వ వర్ధంతిని పురస్కరించుకుని ఆకుల రామకృష్ణ తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అధికారి నాగేశ్వరరావు, మైగాపుల గురవయ్య నాయుడు, కుంచె శ్రీను, పులిదిండి జోగారావు, పులిదిండి సూర్యారావు, కొండేటి బండ వెంకన్న, మీసాల శ్రీను, ఓదూరి రామచంద్రరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెయ్యేరులో : చెయ్యేరు అగ్రహారం సెంటర్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వృద్ధులకు, పండ్లు దుప్పట్లు పంపిణీ చేశారు. కాట్రేనికోన గవర్నమెంట్ హాస్పటల్‌లో రోగులకు పండ్లు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, మాజీ జెడ్పీటిసినాగిడి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించి పేద బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు జరిపి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. చేయడు సర్పంచ్ చెల్లి సురేష్. టిడిపి నాయకులు సూదా బాబురావు, గుత్తుల సూర్యమహాలక్ష్మ, జొన్నాడ రాజారావు, జనిపల్లి సోమన్న, నంద్యాల వెంకన్నబాబు, సలాది నానాజీ, విత్తనాల వెంకటరమణ, నామా వెంక్రిబాబు, బిరా అంబేద్కర్, పెయ్యల ముత్యాలరావు, ఉచ్చల నారాయణ, గాలిపెల్లి శీను, విత్తనాల బుజ్జి, కముజు లక్ష్మి రమణరావు, నంద్యాల బాబి, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెదపూడిలో : తెలుగుదేశం పార్టీని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి సాటి చెప్పిన మహోన్నత వ్యక్తి, ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని టిడిపి సీనియర్ నాయకులు పుట్ట గంగాధర్ చౌదరి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెదపూడి మార్కెట్ సెంటర్‌లో శివంగత ఎన్టీఆర్ 27వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు ఆరుమిల్లి అమ్మన్న, సర్పంచ్ కలవల వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

కరపలో : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎంపీ రామారావు 27 వర్ధంతి వేడుకను కాకినాడ రూరల్ శాసన సభ్యురాలు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. కరప మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.